జిల్లా కేంద్రంలో స్వాతంత్ర్య వేడుకలకు హాజరైన ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్‌కుమార్, సంజయ్ కల్వకుంట్ల, తదితరులు

జగిత్యాల కలెక్టరేట్: కలెక్టరేట్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల కలెక్టరేట్: విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఎస్పీ అశోక్‌కుమార్

మెట్‌పల్లి: మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ సుజాత

మువ్వన్నెల రెపరెపలు

- జిల్లా వ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు
- జాతీయ జెండా ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు
- విద్యా సంస్థల్లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

జిల్లా వ్యాప్తంగా ప్రజలు గురువారం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలతో పాటు సంఘాలు, గ్రామ పంచాయతీల్లో జాతీయ జెండాను ఎగురవేసి, వందనం చేశారు. విద్యాసంస్థల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

జగిత్యాల కలెక్టరేట్/టౌన్/రూరల్/సారంగాపూర్/కొడిమ్యాల/రాయికల్/మెట్‌పల్లి/రూరల్/మారుతీనగర్/కోరుట్ల/రూరల్/ఇబ్రహీంపట్నం/మల్లాపూర్/రాయికల్/గొల్లపల్లి/మేడిపల్లి/కథలాపూర్/వెల్గటూర్/మల్యాల, ఆగస్టు 15: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌తో పాటు క్యాంపు కార్యాలయం, జడ్పీ కార్యాలయంలో గురువారం కలెక్టర్ సత్యప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, గౌతమ్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు, సూపరింటెండెంట్లు, అధికారులు పాల్గొన్నారు. పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అశోక్‌కుమార్ జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో డీఎస్పీలు రఘుచందర్, ఉమామహేశ్వర్ రావు, రంగారెడ్డి, రవీంద్రకుమార్, ఏవో శశికళ, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ ఆరిఫ్ అలీఖాన్, ఆర్‌ఐలు రామకృష్ణ, కిరణ్‌కుమార్, వేణు, ఆర్ఎస్ఐలు, డీపీవో, సిబ్బంది పాల్గొన్నారు. డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రఘుచందర్, జగిత్యాల టౌన్, రూరల్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లలో సీఐ వేణుగోపాల్, ఎస్ఐలు సదాకర్, రాంచంద్రం జెండా ఎగురవేశారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో మధుసూదన్, తహసీల్ కార్యాలయాల్లో తహసీల్దార్లు వర్దన్, రామ్మోహన్‌రావు, జిల్లా కోర్టులో ప్రధాన న్యాయమూర్తి నీలిమ, పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో ఏడీఆర్ డాక్టర్ శ్రీనివాస్, వ్యవసాయ కళాశాలలో డీన్ డాక్టర్ భారతి నారాయణభట్, టీఎన్జీవో భవనంలో జిల్లా అధ్యక్షుడు బోగ శశిధర్, జిల్లా రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్‌లో అధ్యక్షుడు ఎండీ వకీల్, ఆర్యవైశ్య సంఘంలో అధ్యక్షుడు మంచాల కృష్ణ, వర్తక సంఘ భవనంలో అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్, పద్మశాలీ సేవా సంఘంలో అధ్యక్షుడు గంగాధర్, పద్మనాయక కల్యాణ మండలంలో వెలమ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, స్వర్ణకార సంఘ భవనంలో అధ్యక్షుడు గన్నేరువరం బుచ్చయ్య, విశ్వబ్రాహ్మణ సంఘ భవనంలో అధ్యక్షుడు రమణ, పాత బస్టాండ్‌లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పైడిపెల్లి సత్యనారాయణరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఉద్యమకారుల ఫోరం భవనంలో నిర్వహించిన వేడుకల్లో అధ్యక్షుడు జవ్వాజి శంకర్, నాయకులు నాచుపల్లి రెడ్డి, బాలాజీ, రాజు, సాయి, రాజేశ్, ప్రేమ్‌కుమార్, మధు, శేఖర్ పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో స్వాతంత్ర్య వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో విద్యా సంస్థల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే, జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల్లో నిర్వహించిన వేడుకల్లో మండల ప్రత్యేకాధికారి రాజ్‌కుమార్, ఎంపీడీవోలు విజయలక్ష్మి, రమాదేవి, సింగిల్ విండో చైర్మన్ పత్తిరెడ్డి మైపాల్ రెడ్డి, సభ్యులు గంగారం, లక్ష్మీనర్సయ్య, దేవమ్మ, శంకరయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో ప్రత్యేకాధికారులు సుజాత, చిత్రు, మాజీ ఎంపీపీలు కోల జమున, మసర్తి రమేశ్, మాజీ జడ్పీటీసీలు మేడిపల్లి మనోహర్ రెడ్డి, పాత పద్మ-రమేశ్, మాజీ ఉపాధ్యక్షులు సొల్లు సురేందర్, బల్మూరి లక్ష్మణ్ రావు, సింగిల్ విండో చైర్మన్లు రాంచందర్ రావు, నవీన్ రావు, నర్సింహారెడ్డి, మల్లారెడ్డి, ఎంపీడీవో లచ్చాలు, తహసీల్దార్లు రమేశ్, శ్రీనివాస్, విద్యాధికారి భీమయ్య, ఏపీఎం రాజయ్య, ఏపీవో శ్రీలత, ఏఈ సతీశ్, కళాశాలల ప్రిన్సిపాళ్లు రమేశ్ బాబు, రామకృష్ణ, బీఆర్ఎస్ సారంగాపూర్ మండల సమన్వయ కమిటీ సభ్యులు సాగి సత్యం రావు, రాజు, అనంతుల గంగారెడ్డి, మాజీ సర్పంచులు బల్మూరి నారాయణ రావు, బైరి మల్లేశ్ యాదవ్, మద్దెల ఆనంద్ రాజ్, గుర్రపు స్వామి, నాయకులు రాజేందర్ రెడ్డి, రమేశ్, రాంచందర్ రెడ్డి, సుభాష్, వరుణ్‌కుమార్, రవీందర్ రెడ్డి, ప్రకాశ్, నర్సయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు. కొడిమ్యాల మండల పరిషత్ కార్యాలయంతో పాటు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేకాధికారి చరణ్‌దాస్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో జ్యోతి, సెర్ప్ కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు గౌతమి, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ రాజమణి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సందీప్, పీహెచ్‌సీలో వైద్యురాలు పరమేశ్వరి, పశువైద్యశాలలో డాక్టర్ కరుణాకర్, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ లావణ్య, కేజీబీవీలో ప్రత్యేకాధికారి లింగవ్వ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, కొడిమ్యాల, పూడూర్, తిర్మలాపూర్ సొసైటీల్లో చైర్మన్లు మేన్నేని రాజనర్సింగరావు, బండ రవీందర్ రెడ్డి, పోలు రాజేందర్, ఆయా పార్టీల కార్యాలయాల వద్ద అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, రేకులపల్లి రవీందర్‌రెడ్డి, నాచుపల్లి జేఎన్టీయూలో ప్రిన్సిపాల్ ప్రభాకర్ జెండా ఎగురవేశారు. మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ రాణవేని సుజాత, సబ్‌కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి ప్రసాద్, సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో శ్రీనివాస్, సబ్‌ట్రెజరీ కార్యాలయంలో ఏటీవో రాజయ్య, సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు, ఆర్టీసీ డిపోలో డీఎం దేవరాజు, ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో డీఈ తిరుపతి, తహసీల్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్ రాజ్‌మహ్మద్, బీఆర్ఎస్ కార్యాలయంలో పట్టణాధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ప్రిన్సిపాళ్లు వెంకయ్య, వెంకటేశ్వర్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ మోహన్, జూనియర్ సివిల్ జడ్జి అరుణ్‌కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, సీఐ నిరంజన్‌రెడ్డి, అధికారులు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. మెట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేకాధికారి సత్యనారాయణ పతాకావిష్కరణ చేయగా, ఏపీవో తిరుపతి, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. వెల్లుల్ల బస్టాండ్ వద్ద, కేటీఆర్ కాలనీలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, వెల్లుల్ల గండిహనుమాన్ ఆలయ సమీపంలో జడ్పీ మాజీ సభ్యుడు ఆకుల లింగారెడ్డి పతాకావిష్కరణ చేశారు. మెట్‌పల్లి, మెట్లచిట్టాపూర్ సహకార సంఘంలో అధ్యక్షుడు కేసిరెడ్డి నవీన్‌రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. కార్యదర్శులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మాదాపూర్ కాలనీలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ అన్నం లావణ్య, బీఆర్ఎస్ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి గుడ్ల మనోహర్, కాంగ్రెస్ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, పోలీస్ స్టేషన్‌లో సీఐ సురేశ్ బాబు, కోర్టు ఆవరణలో న్యాయమూర్తి పావని జాతీయ జెండా ఎగురవేశారు. కోరుట్ల మండల పరిషత్ కార్యాలయంలో ఆర్డీవో ఆనంద్‌కుమార్, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ కిషన్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో నాగమణి, అయిలాపూర్ పీహెచ్‌సీలో వైద్యురాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేకాధికారులు జాతీయ జెండా ఎగురవేశారు. ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీవో కృపాకర్, ఏపీవో మమత, కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజేందర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో దీపిక, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ అనిల్, పీహెచ్‌సీలో డాక్టర్ హరీశ్, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం శంకర్, గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులు, ఆయా సంఘాల్లో అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మల్లాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేకాధికారి, మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ వీర్‌సింగ్, ఐకేపీలో ఏపీఎం దేవరాజ్, గ్రంథాలయంలో లైబ్రేరియన్ భీంరాజ్, మల్లాపూర్ జీపీలో ప్రత్యేకాధికారి, తహసీల్దార్ వీర్‌సింగ్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కిరణ్‌కుమార్, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏడీఈ శ్రీనివాసరావు, సింగిల్‌విండో కార్యాలయాల్లో చైర్మన్లు నర్సారెడ్డి, నరేశ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, అంజిరెడ్డి, మొగిలిపేటలో టీపీసీసీ డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్‌రావు, బీఆర్ఎస్ కార్యాలయంలో మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, కాంగ్రెస్ కార్యాలయంలో కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి, బీజేపీ కార్యాలయంలో మండలాధ్యక్షుడు ముద్దం సత్యనారాయణ, జీపీల్లో ప్రత్యేకాధికారులు, పద్మశాలీ సంఘంలో మండలాధ్యక్షుడు అయ్యోరి దశరథం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సింగిల్‌విండో చైర్మన్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. రాయికల్ పట్టణంతో పాటు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, సంఘాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. గొల్లపల్లి తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ జమీరొద్దీన్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాంరెడ్డి, చెందోలి సహకార సంఘంలో అధ్యక్షుడు మాధవరావు, విద్యుత్ ఉపకేంద్రంలో ఏఈ దివాకర్ రావు, పీహెచ్‌సీలో డాక్టర్ నరేశ్, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం త్రివేణి, ఎమ్మార్సీలో ఏఈవో జమునాదేవి, పశువైద్యశాలలో డాక్టర్ రవీందర్, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేకాధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మేడిపల్లి, భీమారం మండలాల్లో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. కథలాపూర్ మండలంలో మండల ప్రత్యేకాధికారి మదన్‌మోహన్, ఎంపీడీవో శంకర్, ఎస్ఐ నవీన్‌కుమార్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. వెల్గటూర్ తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ శేఖర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్‌రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఉమాసాగర్, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం చంద్రకళ, వెటర్నరీ దవాఖానలో డాక్టర్ శ్రీప్రియ, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ కట్ల శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేకాధికారులు జాతీయ జెండా ఆవిష్కరించారు. అలాగే, ఎండపల్లి మండలంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. మల్యాల తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ మునీందర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో స్వాతి, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ కార్యాలయంలో డీఈఈ చంద్రశేఖర్, ఇరిగేషన్ డివిజన్ కార్యాలయంలో డీఈఈ తిరుపతి, పోలీస్ స్టేషన్‌లో సీఐ రవి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ చంద్రదీపక్, మార్కెట్ కమిటీలో కార్యదర్శి రాజేశ్వరీ, సహకార సంఘాల్లో రాంలింగారెడ్డి, సాగర్‌రావు, మధుసూదన్ రావు, కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థాన కార్యాలయంలో ఈవో రామకృష్ణారావు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేకాధికారులు జాతీయ జెండా ఆవిష్కరించారు.

కొడిమ్యాల: జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మండల ప్రత్యేకాధికారి చరణ్‌దాస్

మల్యాల: కొండగట్టు అంజన్న ఆలయ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ఈవో రామకృష్ణారావు, అర్చకులు, సిబ్బంది, వేద పాఠశాల విద్యార్థులు

కోరుట్ల రూరల్: జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఆర్డీవో ఆనంద్ కుమార్

సారంగాపూర్: జెండాకు వందనం చేస్తున్న అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు

జిల్లా కేంద్రంలో జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు

మెట్‌పల్లి రూరల్: వెల్లుల్లలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి

ఇబ్రహీంపట్నం: తహసీల్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ ప్రసాద్, తదితరులు

మల్లాపూర్: మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్

వెల్గటూర్: కిషన్‌రావుపేటలో స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు

జగిత్యాల టౌన్: జాతీయ నాయకుల వేషధారణలో అల్ఫోర్స్ చిన్నారులు

రాయికల్: జాతీయ జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ ఎండీ ఖయ్యూం

కథలాపూర్: జెండాకు వందనం చేస్తున్న అధికారులు

మెట్‌పల్లి: జెండాకు వందనం చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి ప్రసాద్

మేడిపల్లి: వేడుకల్లో పాల్గొన్న తహసీల్దార్ వసంత, అధికారులు, సిబ్బంది

మారుతీనగర్ : మెట్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో విద్యార్థినికి నగదు ప్రోత్సాహకం అందజేస్తున్న ప్రతినిధులు

ఉత్తమ సేవలకు ప్రశంసలు

జిల్లా కేంద్రంలోని పరేడ్ మైదానంలో గురువారం నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది.
-జగిత్యాల కలెక్టరేట్

దివ్యాంగుడి నిరసన

మారుతీనగర్, ఆగస్టు, 15 : తన ఇంటి ముందు మురుగు కాలువను నిర్మించకుండా అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మల్లాపూర్ మండలం ముత్యంపేటకు చెందిన మర్రిపెల్లి రాజగంగారాం అనే దివ్యాంగుడు గురువారం పట్టణంలోని పాతబస్టాండ్ శాస్త్రీచౌరస్తా వద్ద రహదారిపై మూడు చక్రాల వాహనం అడ్డుగా పెట్టి నిరసన తెలిపాడు. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడడంతో డీఎస్పీ నిరంజన్‌రెడ్డి, ఎస్ఐలు ఘటనా స్థలానికి చేరుకొని సముదాయించి, అక్కడి నుంచి పంపించారు.

మహనీయుల త్యాగాల ఫలితంగానే స్వాతంత్ర్యం

మెట్‌పల్లి, ఆగస్టు 15:ఎంతో మంది మహనీయుల త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ప్రభుత్వ దవాఖానలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల జీవిత గాథలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, దవాఖాన సూపరింటెండెంట్ సాజిద్ అహ్మద్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

జగిత్యాల కలెక్టరేట్, ఆగస్టు 15: జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో గురువారం నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలను జిల్లా న్యాయమూర్తి నీలిమ, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్‌కుమార్, అడిషనల్ కలెక్టర్ రాంబాబు వీక్షించారు. నృత్యాలు చేసిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కాగా, వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లు ప్రభుత్వ పథకాలు కండ్లకు కట్టినట్లుగా ఉన్నాయి.

తీగలాగితే కదులుతున్న డొంక!

- వెలుగులోకి మరో ఇద్దరి బాలికల కిడ్నాప్
- కొనసాగుతున్న పోలీసుల దర్యాప్తు

మెట్‌పల్లి, ఆగస్ట్ 15: పట్టణంలో మూడు రోజుల క్రితం రెండేళ్ల బాలుడు కిడ్నాప్ ఉదంతం సుఖాంతమైన విషయం తెలిసిందే. కాగా, ఈ కిడ్నాప్ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. తీగ లాగితే డొంక కదిలినట్లుగా కిడ్నాప్‌కు పాల్పడిన నిందితుడు, అతని భార్య లావణ్యతో కలిసి గతంలో మరో ఇద్దరి బాలికల కిడ్నాప్‌కు పాల్పడిన వ్యవహారం బయటపడినట్లు సమాచారం. గత జూన్‌లో ఆరేళ్ల బాలికను కిడ్నాప్ చేసి మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామానికి చెందిన ఒకరికి రూ. 2 లక్షలకు విక్రయించగా, మూడేళ్ల బాలికను మెట్‌పల్లి పట్టణంలోని హనుమాన్‌నగర్‌కు చెందిన ఒకరికి రూ.1.50 లక్షలకు విక్రయించినట్లు పోలీసుల దర్యాప్తులో వెలుగు చూసినట్లు సమాచారం. మరిన్ని నేరాలు బయటపడనున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయమై సీఐ నిరంజన్ రెడ్డిని వివరణ కోరగా మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఇంటింటా ఇన్నోవేటర్ వినూత్న ఆవిష్కరణ

జగిత్యాల టౌన్, ఆగస్టు 15: ఇంటింటా ఇన్నోవేటర్ వినూత్న ఆవిష్కరణ అని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా స్థానిక పరేడ్ మైదానంలో గురువారం జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇంటింటా ఇన్నోవేటర్ స్టాల్ ఆకట్టుకుంది. కాగా, స్టాళ్లను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించి, విద్యార్థులను అభినందించారు. ఇక్కడ డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ జలంధర్, అదనపు కలెక్టర్లు రాంబాబు, గౌతమ్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులున్నారు.

వరద కాలువలోకి దూసుకెళ్లిన ట్రాక్టర్

మల్యాల, ఆగస్టు 15: రాంపూర్ గ్రామ పరిధిలోని వరదకాలువలోకి ట్రాక్టర్ ట్రాలీతో సహా దూసుకెళ్లిన ఘటన గురువారం జరిగింది. స్థానికులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. రాంపూర్ ఒడ్డెర కాలనీకి చెందిన దున్నపోతుల మహేశ్ ట్రాక్టర్ నడుపుకొంటూ వస్తున్న క్రమంలో సింగిల్ బ్రేక్ పైడిల్‌పై కాలు పడడంతో అదుపు తప్పి వరదకాలువలోకి దూసుకెళ్లింది. మహేశ్ చాకచక్యంగా వ్యవహరించి వరదకాలువ గడ్డలపై దూకగా తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. వరదకాలువలో పడిపోయిన ట్రాక్టర్‌ను వెలికి తీసేందుకు స్థానిక గజ ఈతగాళ్లు ప్రయత్నించగా 8 మీటర్ల నీటి మట్టం ఉండడంతో అన్ని ప్రయత్నాలు విఫలమయ్యాయి.

తీజ్ ఉత్సవాలకు విప్ హాజరు

కథలాపూర్, ఆగస్టు 15: కథలాపూర్ మండలం రాజారాం తండాలో గురువారం నిర్వహించిన తీజ్ ఉత్సవాలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. అనంతరం కథలాపూర్‌లోని సీతారామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

పేద యువతుల వివాహానికి చేయూత

జగిత్యాల, ఆగస్టు 15: జగిత్యాలకు చెందిన అనాథ యువతులు బొమ్మిడి రుచిత, నగురి సౌమ్య, నూకపల్లి గ్రామానికి చెందిన పేద యువతి ఇమ్రాన మహ్మద్ వివాహం నిశ్చయమైంది. కాగా, సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో రంగ మల్లేశం-శ్రీదేవి, గౌరిశెట్టి గోపీకృష్ణ-కవిత దంపతుల ఆర్థిక సహకారంతో ఒక్కొక్కరికీ పుస్తె మట్టెలు, దుస్తులు, బంగారు గొలుసు, 25 కిలోల బియ్యం, ఇతర సామగ్రి అందజేశారు. సత్యసాయి సేవా సమితి సభ్యులు బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మీనారాయణ, ఆనంద్, రాజశేఖర్, సునీల్, లక్ష్మీనారాయణ, రాజశేఖర్, లక్ష్మణ్, జయశ్రీ, శ్రీలత, వీణ, అర్చన, రజిత, లక్ష్మి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లను పెట్టుకోవాలి

మల్లాపూర్, ఆగస్టు 15: రైతులు వ్యవసాయ విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లను పెట్టుకోవాలని విద్యుత్‌శాఖ ఏడీఈ శ్రీనివాసరావు సూచించారు. మండల కేంద్రంలోని రాందాస్‌పేట శివారులో రైతులకు కెపాసిటర్ల వినియోగంపై గురువారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది దేవేందర్, శ్రీనివాస్, రవితేజ, రంజిత్, సోమేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేత

మల్లాపూర్, ఆగస్టు 15: చిట్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొత్తదాం రాజ్‌పల్లి ఉన్నత పాఠశాలలో కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విద్య జ్యోతి పథకం కింద 8 మంది విద్యార్థులకు రూ. 5 వేల చొప్పున స్కాలర్‌షిప్‌లను బ్యాంక్ అధికారులు గురువారం అందజేశారు. అలాగే, రేగుంటలో వాయుపుత్ర యూత్ ఆధ్వర్యంలో ఇటీవల పదో తరగతి టాపర్లుగా నిలిచిన ముగ్గురు విద్యార్థులకు రూ.11,110 అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మేనేజర్ రాజు, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మేడిపల్లి, ఆగస్టు 15: భీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన పంచాతి లక్ష్మి, మల్యాల భాగ్య, మర్రిపల్లి రమ్యకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం మంజూరైంది. గురువారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.

కథలాపూర్‌లో జ్వర పంజా

కథలాపూర్, ఆగస్టు 15: కథలాపూర్‌లో ఇంటికొకరు చొప్పున జ్వరంతో బాధపడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అధికారులు స్పందించి వైద్య శిబిరం ఏర్పాటు చేసి, పారిశుధ్య పనులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

స్వగ్రామానికి చేరిన మృతదేహం

కోరుట్ల రూరల్, ఆగస్టు 15: యూసుఫ్‌నగర్‌కు చెందిన ఉత్కం శ్రీనివాస్ గౌడ్ గత నెల 17న గుండెపోటుతో షార్జాలో మృతి చెందగా, గురువారం మృతదేహం ఇంటికి చేరింది. దీంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

మూడో విడుతలో 13 వేల మందికి రుణమాఫీ

జగిత్యాల టౌన్, ఆగస్టు 15: రాష్ట్ర ప్రభుత్వం పంట రుణ మాఫీ ప్రక్రియలో భాగంగా గురువారం మూడో విడుత నిధులను విడుదల చేసింది. జిల్లాలో 10,455 కుటుంబాల్లోని 13,799 మంది రైతుల ఖాతాల్లో రూ. 172.34 కోట్లు జమ చేయనుంది. ఈ మొత్తాన్ని రైతుల పంట రుణ ఖాతాల్లో జమ చేయనున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి వాణి పేర్కొన్నారు. మూడో విడుతలో రుణమాఫీ కాని రైతులు జిల్లాలోని వ్యవసాయాధికారులను లేదా కలెక్టరేట్ కార్యాలయంలోని గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

వయోవృద్ధులకు టాస్కా అండ

జగిత్యాల, ఆగస్టు 15: జిల్లాలోని వయోవృద్ధుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టాస్కా) అండగా ఉంటుందని అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక అసోసియేషన్ జిల్లా కార్యాలయ ఆవరణలో గురువారం ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED
PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available,
ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189